క్లుప్తంగా

8న తెరసం పదేళ్ల పండుగ

నిజామాబాద్ రూరల్: హైదరాబాద్‌లో డిసెంబర్ 8న 'తెలంగాణ రచయితల సంఘం (తెరసం) పదేళ్ల సాహిత్య సభలు' నిర్వహించనున్నట్లు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఘనపురం దేవేందర్ తెలిపారు. ఈమేరకు శుక్రవారం నగరంలోని కేర్ డిగ్రీ కళాశాలలో సభలకు సంబంధించిన కరపత్రాలను వారు ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రచయితల సంఘం స్థాపించబడి దశాబ్ద కాలం పూర్తయిన సందర్భంగా తెలంగాణ అస్తిత్వ సాహిత్యం వర్తమాన సందర్భం అనే అంశంపై సాహిత్య సభలు నిర్వహిస్తున్నామన్నారు. జిల్లా అధ్యక్షుడు సరాల సుధాకర్, తిరుమల శ్రీనివాస్, వేణుగోపాలస్వామి, మద్దుకూరి సాయిబాబు, సిర్పలింగం, విట్టం ధనుంజయ్, కొయ్యాడ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులు సరికావు



నిజామాబాద్ రూరల్: కాంగ్రెస్ పార్టీ బీఆర్ఎస్ నాయకులపై, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలపై చేస్తున్న అక్రమ అరెస్టులు సరికావని, వెంటనే నిలిపివేయాలని జెడ్పీ మాజీ చైర్మన్ విఠల్‌రావు డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు హరీష్‌రావు, కౌశిక్‌రెడ్డిల అరెస్టులపై నిరసనగా శు క్రవారం హైదరాబాద్ వెళుతున్న ఆయనను పో లీసులు నిజామాబాద్‌లోని తన నివాసంలో హౌస్ అరెస్టు చేశారు.విఠల్‌రావు మాట్లాడుతూ..అక్రమ అరెస్టులను ఖండిస్తున్నామన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరసన



నిజామాబాద్ అర్బన్: జిల్లా విద్యాశాఖలోని సమగ్ర శిక్ష ఉద్యోగులు శుక్రవారం ధర్నాచౌక్‌లో రిలే దీక్షలు చేపట్టారు. తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. తమను రెగ్యులర్ చేయాలని, హెల్త్‌కార్డులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని పేర్కొన్నారు. వీరి నిరసనకు టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు వెనిగెళ్ల సురేష్, తపస్ నాయకులు మద్దతు పలికారు.

నగరంలో వైద్య శిబిరం



నిజామాబాద్ నాగారం: నగరంలోని పాములబస్తీలో శుక్రవారం అంబేడ్కర్ వర్ధంతి సందర్భంగా జిల్లా భీమ్ ఆర్మీ, సన్‌రైజ్ హాస్పిటల్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. టీజీవో జిల్లా అధ్యక్షుడు అలుక కిషన్ శిబిరాన్ని ప్రారంభించి, అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. అనంతరం వైద్యులు పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. భీమ్‌ఆర్మీ జిల్లా కార్యదర్శి బత్తుల కిష్టయ్య, జిల్లా అధ్యక్షుడు మాదాలే అజయ్, వెంకటరమణ, విజయ్ సాలుంకే, సాయినాథ్ గైక్వాడ్, యాదగిరి, లింగయ్య, దేవయ్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక



జక్రాన్‌పల్లి: మండలంలోని తొర్లికొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికయ్యారు. బాలికల విభాగంలో నిత్యశ్రీ , సరిత, బాలుర విభాగంలో పవన్ ఎంపికయ్యారు. ఆర్మూర్‌లో జరుగనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో వారు పాల్గొననున్నట్లు పీడీ మర్కంటి గంగా మోహన్ తెలిపారు. అలాగే జగిత్యాల జిల్లాలో జరిగే రాష్ట్ర మహిళల సీనియర్ బేస్‌బాల్ పోటీలలో పాఠశాల విద్యార్థిని గడ్డం సంధ్య జిల్లా జట్టుకు ఎంపికైనట్లు ఆయన తెలిపారు. ఈసందర్భంగా వారిని హెచ్‌ఎం, ఎంఈవో శ్రీనివాస్ అభినందించారు.

ఆర్థికసాయం అందజేత



మోపాల్(నిజామాబాద్‌రూరల్): బోర్గాం(పి) 5వ డివిజన్‌లోగల ఓ ఆడబిడ్డ పెళ్లికి జై భారత్ గణేష్ మండలి సభ్యులు రూ.1.51లక్షలు ఆర్థికసాయం అందజేశారు. గ్రామానికి చెందిన కారోబార్, జై భారత్ గణేష్ మండలి సభ్యుడు రచ్చ రవీందర్ కొన్నేళ్ల క్రితం చనిపోయాడు. రవీందర్ కుమార్తె వివాహం శుక్రవారం జరుగగా సభ్యులు హాజరై, ఆర్థికసాయం అందజేశారు. సభ్యులు చిరంజీవి గంగారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ఈగ నర్సారెడ్డి, సూర్యారెడ్డి, విక్రంరెడ్డి, చిన్నారెడ్డి, సాయిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



నగరంలోని కాంగ్రెస్ భవన్‌లో నివాళులు అర్పిస్తున్న పార్టీ నేతలు



జిల్లా బీజేపీ కార్యాలయంలో..



బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..

అంబేడ్కర్‌కు ఘన నివాళి



తెయూలో ఎంఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో..



నగరంలో మాల మహానాడు ఆధ్వర్యంలో..



నిజామాబాద్‌లో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే ధన్‌పాల్, కార్పొరేటర్లు, నేతలు



ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో..



దళిత కళ్యాణ్ సమితి ఆధ్వర్యంలో..

నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో శుక్రవారం రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేడ్కర్ వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లాకేంద్రంతోపాటు ఆయా నియోజకవర్గాల్లోని అన్ని మండలాలు, గ్రామాల్లోని అంబేడ్కర్ విగ్రహాలు, చిత్రపటాలకు వివిధ పార్టీల నాయకులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, దళిత సంఘాల నాయకులు పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. పలువురు వక్తలు మాట్లాడుతూ.. దళిత, బలహీన వర్గాల వికాసానికి అంబేడ్కర్ ఎంతో కృషి చేశారని వారన్నారు. ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని అన్నారు. దేశానికి చేసిన సేవలను కొనియాడారు.

–సాక్షి నెట్‌వర్క్



సిరికొండ మండలం గడ్కోల్‌లో..



డిచ్‌పల్లిలో మాలమహానాడు ఆధ్వర్యంలో..



తెయూ క్యాంపస్‌లో ఏబీవీపీ ఆధ్వర్యంలో..

మహిళలను లక్షాధికారులను చేయడమే ధ్యేయం

- రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి
- లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ



రూరల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి

నిజామాబాద్ రూరల్: రాష్ట్రంలో మహిళలకు పెద్ద పీట వేస్తూ వారిని లక్షధికారులుగా చేయడమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి అన్నారు. కంఠేశ్వర్ బైపాస్‌లోగల రూరల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం డిచ్‌పల్లి, మోపాల్, నిజామాబాద్ రూరల్ మండలాలకు చెందిన లబ్ధిదారులకు కల్యాణలక్ష్మీ, షాదీముబారక్, సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్రంలో సంక్రాంతి నుంచి రేషన్ షాపుల్లో సన్నబియ్యం పంపిణీ చేయనున్నట్లు వివరించారు. అర్హులై ఉండి ఖాళీ స్థలం ఉన్న వారికి రాష్ట్ర ప్రభుత్వం ఇళ్ల నిర్మాణం చేపడుతుందన్నారు. ఇళ్లు లేని నిరుపేదలు ఆన్‌లైన్ ద్వారా ఇందిరమ్మ ఇళ్లకు త్వరలో దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. ఐడీసీఎంఎస్ చైర్మన్ తారాచంద్ నాయక్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక



ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్న బీజేపీ జిల్లా ఎస్టీ మోర్చా అధ్యక్షుడు కిషన్‌నాయక్

నిజామాబాద్ రూరల్/జక్రాన్‌పల్లి: జిల్లా ఎస్టీ మోర్చా బీజేపీ అధ్యక్షుడు బాదావత్ కిషన్‌నాయక్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. రూరల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం ఆయనకు ఎమ్మెల్యే భూపతిరెడ్డి పార్టీ కండువా వేసి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై స్వచ్ఛందంగా పార్టీలో చేరుతున్నట్లు రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి అన్నారు. నాయకులు సాయిరెడ్డి, పోలసాని శ్రీనివాస్, విద్యాసాగర్, రామచందర్ గౌడ్, కుమార్‌రెడ్డి, నరేష్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వీఆర్‌ఏల వినతి..

తమ సమస్యలను పరిష్కరించాలని వీఆర్‌ఏలు కోరారు. ఈమేరకు వారు రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డికి వినతిపత్రం అందజేశారు.

వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చాలి..



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న వడ్డెర సంఘం నాయకులు

డిచ్‌పల్లి: వడ్డెర కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చాలని తెలంగాణ వడ్డెర సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం నిజామాబాద్ వడ్డెర సంఘం నాయకులు రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. జిల్లా ఉపాధ్యక్షుడు దండుగుల సాయిలు, రాజన్న, అనిల్ కుమార్, రాకేష్, శ్రీనివాస్, సతీష్, శివరాత్రి గంగరాజ్యం, కుమిరే గంగాదర్, స్వామి, కుల పెద్దలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన యూత్ అధ్యక్షుడు

సిరికొండ: మండలంలోని న్యావనంది గ్రామానికి చెందిన ప్రవీణ్ యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఈసందర్భంగా శుక్రవారం ఆయన ఎమ్మెల్యే భూపతిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రవీణ్‌ను ఎమ్మెల్యే సన్మానించారు. నాయకులు బాకారం రవి, ఉమ్మాజీ నరేష్, మల్లేష్ యాదవ్, నరేందర్, ప్రసాద్, సురేష్, చింటు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఆలయ వార్షికోత్సవాలు ప్రారంభం



నిజామాబాద్ రూరల్: మోపాల్ మండలంలోని బోర్గాం(పి)లోగల సుబ్రహ్మణ్యస్వామి ఆలయ నవమ వార్షికోత్సవాలు శుక్రవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈసందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యాక్రమాలు, హోమాలు చేపట్టారు. కార్యక్రమంలో ఆలయ ప్రతినిధులు శ్రీనివాస్‌రెడ్డి, పల్లె శ్రీనివాస్, గంగాధర్ గురుస్వామి, సాయిరెడ్డి, హనుమన్లు గంగాదాసు, అయ్యప్ప మాలధారులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఇందిరమ్మ ఇళ్లకు సర్వే

ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ మున్సిపల్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన సర్వే శనివారం నుంచి ప్రారంభమవుతుందని మున్సిపల్ కమిషనర్ రాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఎవరైతే ప్రజాపాలన దరఖాస్తులో ఇందిరమ్మ ఇళ్లను ఎంపిక చేసుకున్నారో వారికి మాత్రమే ఈ సర్వే చేయడం జరుగుతుందన్నారు. సర్వే అధికారులు ఇంటికి వచ్చినప్పుడు ఇంటి పత్రాలకు సంబంధించిన డాక్యుమెంట్లు అందుబాటులో ఉండాలని సూచించారు.

మాంసం ధరలు

చికెన్	ధరలు	డ్రెస్సడ్	180
	(కిలోకు)	లైవ్	140
స్కిన్‌లెస్	220	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	78,900	వెండి(కిలో)	95,500
22 క్యారెట్స్	72,500		

– నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	24	50	గాజరుగడ్డ	50	70
బెండకాయ	30	50	పచ్చిమిర్చి	25	40
బీరకాయ	40	60	దోసకాయ	30	50
దొండకాయ	35	60	ఆలుగడ్డ	35	50
బీర్నీసుకాయ	35	60	గోబిగడ్డ	25	50
కాకరకాయ	30	60	గోబిపువ్వు	50	90
వంకాయ	10	20	బీట్‌రూట్	50	90
పాలకూర	20	40	కరివేపాకు	50	70
మెంతికూర	20	40	చామగడ్డ	35	60
కొత్తిమీర	30	50	గోరుచిక్కుడు	35	60
పుదీనా	50	80	చిక్కుడుకాయ	25	50
క్యాప్సికం	60	90			

– సుభాష్‌నగర్

ఆకట్టుకున్న సైన్స్‌ఫెయిర్

నగరంలోని ఎస్‌ఎఫ్‌ఎస్ పాఠశాలలో జిల్లాస్థాయి సైన్స్‌ఫెయిర్ శుక్రవారం ప్రారంభమైంది. వివిధ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్ట్‌లు ఆకట్టుకున్నాయి. ప్రారంభోత్సవం సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

–సాక్షి ఫొటోగ్రాఫర్, నిజామాబాద్



ప్రదర్శనలను తిలకిస్తున్న విద్యార్థులు



నృత్యం చేస్తున్న విద్యార్థిని





విద్యార్థుల ప్రదర్శనలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యేలు

హిందూ పిల్లలకు శాంతాక్లాజ్ వేషం వెయ్యొద్దు

ఆర్మూర్‌టౌన్: క్రిస్మస్ ప్రోగాంలో భాగంగా హిందూ పిల్లలకు శాంతా క్లాజ్ వేషం వేయించద్దని విశ్వహిందూ పరిషత్, బజరంగ్‌దళ్ సభ్యులు సూచించారు. ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని ప్రయివేట్ పాఠశాలల యాజమాన్యాలను శుక్రవారం వారు కలిసి, మాట్లాడారు. హిందూ మనోభావాలను గౌరవించి క్రిస్టియన్ పిల్లలతో మాత్రమే క్రిస్మస్ జరుపుకునే విధంగా చూడాలన్నారు. వీహెచ్‌పీ, బజరంగ్‌దళ్ సభ్యులు గంగాచరణ్, రవి, ఆనంద్, శీను ఉన్నారు.



కందకుర్తిలో వైద్యశిబిరం

రెంజల్(బోధన్): మండలంలోని కందకుర్తి గ్రామంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత కంటివైద్య శిబిరం నిర్వహించారు. వైద్యులు 82 మందికి పరీక్షలు నిర్వహించగా, 20 మందికి మోతిబిందు ఉన్నట్లు గుర్తించారు. వీరికి బోధన్‌లోని లయన్స్ కంటి ఆస్పత్రిలో శస్త్ర చికిత్సలు నిర్వహిస్తామని కంటి వైద్యుడు సతీష్ పేర్కొన్నారు. హన్మంత్‌రావ్, సురేష్, అద్నాన్, రవీంద్రబాబు, రాము ఉన్నారు.

సైబర్‌నేరాలపై కళాజాత

నవీపేట: మండలంలోని ఫకీరాబాద్ గ్రామంలో శుక్రవారం సైబర్‌నేరాలపై పోలీసులు కళాజాత ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా పోలీసులు మాట్లాడుతూ.. యువత గంజాయి, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండలన్నారు. మహిళల భద్రత కోసం షీ టీమ్ రక్షణ కల్పిస్తుందన్నారు. ఏఎస్‌ఐ యాదరిగిగౌడ్, కళాబృందం సభ్యులు ఉన్నారు.

క్రీడాకారులు పేర్లు నమోదు చేసుకోవాలి

నిజామాబాద్ సిటీ: నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సీఎంకప్ పోటీలు డిసెంబర్ 10 నుంచి 12 వరకు నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ దిలీప్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. టోర్నీలో అథ్లెటిక్స్, ఫుట్‌బాల్, కోకో, వాలీబాల్, యోగా పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు తమ పేర్లను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలన్నారు. వివరాలకు 9701177144, 9866770889ను సంప్రదించాలన్నారు.

ఇందల్వాయి మండలంలో..

ఇందల్వాయి: సీఎం కప్ క్రీడాపోటీల్లో యువత పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఎంపీడీవో లక్ష్మారెడ్డి తెలిపారు. మండలంలోని ఇందల్వాయి ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఈ నెల 10, 11, 12 తేదీలలో పోటీలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలు ఉంటాయని ఔత్సాహికులు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. వివరాలకు ఇందల్వాయి మండల పరిషత్ కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

సుభాష్‌నగర్: నగరంలోని గాజుల్‌పేట్ ఫీడర్‌లో చెట్ల నరికివేత కారణంగా శనివారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉండనున్నట్లు టౌన్–1 ఏడీఈ చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. బురుదుగల్లి, బడా బజార్, గురుద్వారా, గాజుల్‌పేట్‌లో ఉదయం 9గం.ల నుంచి 11గం.ల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందన్నారు. బాబన్‌పహాడ్, హస్మీ కాలనీ, శివాజీ నగర్, శివాజీ చౌక్, తదితర ప్రాంతాల్లో కూడా విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు.

పీసీసీ చీఫ్‌ను కలిసిన జిల్లా యూత్ కాంగ్రెస్ నేతలు



నిజామాబాద్ సిటీ/సిరికొండ: టీపీసీసీ చీఫ్ బొమ్మ మహేష్ కుమార్‌గౌడ్‌ను జిల్లాకు చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు కలిశారు. హైదరాబాద్‌లోని మహేష్‌కుమార్ గౌడ్ నివాసంలో శుక్రవారం వారు కలిసి సన్మానించారు. నిజామాబాద్ రూరల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తూంపల్లి మహేందర్, ఇందల్వాయి మండల్ కాంగ్రెస్ అధ్యక్షులు నవీన్‌గౌడ్, మోపాల్ మండల్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కాల్పోల్ వంశీలకు శాలువా కప్పి సన్మానించారు. పార్టీని బలోపేతం చేయాలని మహేష్‌కుమార్ గౌడ్ సూచించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)	
స్క్రీన్-1	పుష్ప-2(తెలుగు)-10.15, 2.00,6.00,10.00
స్క్రీన్-2	పుష్ప-2(తెలుగు)-1.00,4.45,9.10
స్క్రీన్-3	పుష్ప-2-11.0,3.10,7.00,10.45
పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)	
స్క్రీన్-1	పుష్ప-2(తెలుగు)-10.15 2.20 6.25 10.30
స్క్రీన్-2	పుష్ప-2(తెలుగు)-9.30,1.35, .5.40, 9.45
స్క్రీన్-3	పుష్ప-2(తెలుగు)-10.00,2.05, 6.10, 10.15
స్క్రీన్ -4	పుష్ప-2(తెలుగు)-9.45,1.50, 5.55, 10.20
లలితామహల్	పుష్ప-2(తెలుగు)
దేవి	పుష్ప-2(తెలుగు)
నటరాజ్	పుష్ప-2 (హిందీ)
విజయ్	పుష్ప-2 (తెలుగు)